tanla

Tanla Platforms Limited
Tanla Technology Centre,
Madhapur, Hyderabad,
Telangana, India - 500081
CIN: L72200TG1995PLC021262

+91-40-40099999
91-40-23122999
info@tanla.com
www.tanla.com

July 23, 2026

**BSE Limited**
Phiroze Jeejeebhoy Towers,
Dalal Street,
Mumbai - 400 001

Scrip Code: **532790**

**National Stock Exchange of India Limited**
Exchange Plaza, Bandra-Kurla Complex,
Bandra (East),
Mumbai - 400 051

Symbol: **TANLA**

**Sub: Newspaper Publication of Unaudited Financial Results for Q1 FY'27.**

Dear Madam/Sir,

Pursuant to the provisions of Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed herewith the copies of newspaper publication for Unaudited Financial Results of the Company for the quarter ended June 30, 2026, approved at the Board Meeting held on Wednesday, July 22, 2026, published in The Mint (English) and Namasthe Telangana (Telugu) newspapers on July 23, 2026.

Please take the same on record.

Thanking you

Yours faithfully,
For **Tanla Platforms Limited**
SESHANURADHA CHAVA
Digitally signed by SESHANURADHA CHAVA
Date: 2026.07.23 14:40:30 +05'30'
Seshanuradha Chava
General Counsel and Company Secretary
ACS-15519

MAKE YOUR
MONDAY
MORNING
PLAYFUL

Catch the latest section of
Problematics
to solve a set of intriguing puzzles.



HT
FIRST VOICE. LAST WORD.

**Canara HSBC Life Insurance Company Limited**
**139, Sector - 44, Gurugram-122003, Haryana (India)**
**Tel: 0124-4535500, Email: procurement@canarahsbclife.in**

**NOTICE INVITING BIDS/OFFERS**

Open Tender is invited against **RFP for Managed IT security Services (SOC) dated 23rd July'26.**

Above tender has been uploaded on **https://www.canarahsbclife.com/tenders-notices.html**, website of Canara HSBC Life Insurance Company Ltd. All prospective bidders are advised to visit the aforesaid website for downloading the RFP.

**ONGC AHMEDABAD ASSET**

**NOTICE INVITING EXPRESSION OF INTEREST (EOI)**

ONGC, Ahmedabad Asset, invites Expressions of Interest (EOI) from experienced technology providers / manufacturers / suppliers for the identification and demonstration of a Downhole Heating System (Outside Tubing) (DHHS) for wax mitigation and flow assurance in Sucker Rod Pumping (SRP) and Self-Flow oil wells of Ahmedabad Asset. Interested parties may submit their proposal along with supporting documents by 13.08.2026 to email id **kumar_avinav@ongc.co.in**Any corrigendum / amendment to the EOI shall be notified only through the portal mentioned below. No separate press notification shall be issued. For details, please visit: **https://tenders.ongc.co.in, https://ongcindia.com**

**TANLA PLATFORMS LIMITED**
CIN: L72200TG1995PLC021262
Regd Office: TANLA TECHNOLOGY CENTRE, HITECH CITY ROAD, MADHAPUR, HYDERABAD - 500081
Tel: 040-40099999 | Fax: 040-23122999
Website: www.tanla.com | E-mail: Investorhelp@tanla.com

**STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2026.**

The Board of Directors of the Company at their meeting held on July 22, 2026, approved the unaudited financial results of the Company, for the quarter ended June 30, 2026.

The results, along with the Limited Review Report, have been posted on the Company's website at https://www.tanla.com/newsroom/results-q1-fy27 and can be accessed by scanning the QR code.

**By Order of the Board**
**For TANLA PLATFORMS LIMITED**

**Sd/-**
**D. Uday Kumar Reddy**
**Chairman & CEO**
**DIN:00003382**

**Place:** Hyderabad
**Date:** 22-07-2026

**Note:** The above intimation is in accordance with Regulation 33 read with Regulation 47(1) of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015.

**MUNJAL SHOWA LIMITED**
**CIN:** L34101HR1985PLC020934
**Registered Office & Works:** 9-11, Maruti Industrial Area, Sector-18, Gurugram -122015 (Haryana)
**Tel.:**+91-124-4783000; **Email:** cs@munjalshowa.net
**Website:** www.munjalshowa.net

**NOTICE OF FORTY-FIRST ANNUAL GENERAL MEETING AND RECORD DATE**

**NOTICE** is hereby given that the **41st Annual General Meeting ("AGM")** of Munjal Showa Limited ("Company") will be held on **Monday, August 24, 2026 at 11:00 A.M. (IST)** through Video Conference / Other Audio-Visual Means ("VC/OAVM"), in compliance with the applicable provisions of the Companies Act, 2013, the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, and applicable circulars issued by the Ministry of Corporate Affairs ("MCA") and the Securities and Exchange Board of India ("SEBI").

The Notice of AGM and the Annual Report for the financial year 2025-26 are being sent electronically to all members whose e-mail addresses are registered with the Company / Registrar & Share Transfer Agent ("RTA") / Depository Participants ("DPs"), and are available on the website of the Company at www.munjalshowa.net, on the websites of BSE Limited (www.bseindia.com) and National Stock Exchange of India Limited (www.nseindia.com), and on the e-voting website of Central Depository Services (India) Limited ("CDSL") at www.evotingindia.com.

**Book Closure:** The Register of Members and Share Transfer Books of the Company will remain closed from Thursday, August 6, 2026 to Monday, August 24, 2026 (both days inclusive).

**Record Date for Dividend:** Wednesday, August 5, 2026 has been fixed as the Record Date for determining the entitlement of members to dividend for the financial year 2025-26, if approved by the members at the AGM.

**Cut-off Date for e-Voting:** Monday, August 17, 2026 has been fixed as the cut-off date for determining the eligibility of members to cast vote(s) through remote e-voting or e-voting at the AGM, in accordance with Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014. Only members holding shares as on the cut-off date shall be entitled to avail the facility of remote e-voting or e-voting at the AGM.

**Remote e-Voting:** The remote e-voting period commences on Friday, August 21, 2026 at 9:00 A.M. and ends on Sunday, August 23, 2026 at 5:00 P.M. Members who have not cast their vote(s) by remote e-voting may exercise their right to vote through the e-voting facility available during the AGM.

Any person who becomes a member of the Company after dispatch of the Notice of AGM and holds shares as on the cut-off date, i.e., Monday, August 17, 2026, may obtain the login credentials for e-voting by sending a request to the RTA of the Company, MCS Share Transfer Agent Limited, at helpdeskdelhi@mcsregistrars.com.

**Dividend:** Dividend, if approved by the members at the AGM, shall be paid only through electronic mode on or before Wednesday, September 23, 2026, in compliance with Regulation 12 read with Schedule I of the SEBI Listing Regulations, as amended vide the SEBI (LODR) (Fifth Amendment) Regulations, 2025 (effective November 19, 2025). Members are requested to ensure that their bank account and KYC details are updated with their Depository Participant / the Company's RTA. Dividend in respect of folios with unupdated bank/KYC details shall be withheld and released electronically only upon such updation; no dividend warrant/demand draft shall be issued. Members may further note that, pursuant to the Income Tax Act, 2025, dividend is taxable in the hands of members and the Company shall deduct Tax at Source (TDS) at applicable rates. Members are requested to submit the relevant documents/declarations in accordance with the Income Tax Act, 2025 - for further details, please refer to the Notes to the Notice of AGM.

Members holding shares in physical mode may send a request to the RTA of the Company, at helpdeskdelhi@mcsregistrars.com or admin@mcsregistrars.com providing: (i) Scanned copy of the signed request letter which shall contain member's name, Folio No., bank details (Bank account number, bank and branch name and address, IFSC, MICR details) (ii) self-attested copy of the PAN card and (iii) cancelled cheque leaf.

For any grievances connected with e-voting, members may contact Mr. Ravinder Sharma, Company Secretary & Compliance Officer, Munjal Showa Limited, at cs@munjalshowa.net or 0124-4783000.

**Members are requested to carefully read all the Notes set out in the Notice of the AGM, including instructions for joining the AGM and the manner of casting vote(s) through remote e-voting and e-voting during the AGM.**

**By the order of the Board of Directors**
**Sd/-**
**Ravinder Sharma**
**Company Secretary & Compliance Officer**
**M. No. A72077**


**Place : Gurugram**
**Date : July 22, 2026**

mint Think Ahead. Think Growth.

The markets are noisy your view doesn't have to be
All the insights that matters only on mint

Trending Stocks | Sectoral Deepdive | Results Corner & more

Download Now




Mint App   www.livemint.com   live_mint   livemint

# ఒక్క ఓటరూ మిస్ కావద్దు

- జాబితా నుంచి ఒక్క పేరూ పోవద్దు
- ఓటర్ల పూర్తి వివరాలు లేకపోవడంతో చాలామందికి నోటీసులు ఇచ్చారు
- వారందరికీ మార్గనిర్దేశం చేయాలి
- 3 వరకు 'సర్'లో నిమగ్నం కావాలి
- 'సర్' కమిటీకి కేటీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ఎల్ రమణ, కొప్పుల ఈశ్వర్, బాజిరెడ్డి గోవర్ధన్, గాదరి కిశోర్, సతీశ్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 22(నమస్తే తెలంగాణ) : అర్హుల పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పార్టీ శ్రేణులను ఆదేశించారు. పూర్తి వివరాలు అందుబాటులో లేక రాష్ట్రంలో లక్షలాది మందిని నోటీసులు జారీ చేసే విభాగంలో చేర్చారని చెప్పారు. అలాంటి ఓటర్లకు నోటీసులు అందిన వెంటనే పార్టీ శ్రేణులు వారికి మార్గనిర్దేశం చేయాని సూచించారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో బుధవారం పార్టీ 'సర్' కార్యక్రమాల పర్యవేక్షణ కమిటీతో కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆధ్వర్యంలోని ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న 'సర్' పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను కేటీఆర్‌కు వివరించింది. ఈ సందర్భంగా కమిటీకి ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ పత్రాలు సమర్పించే చివరి తేదీ ఆగస్టు 3వరకు శ్రేణులు ఇందులో నిమగ్నం కావాలని కోరారు.

**డ్రాఫ్ట్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి**

ఆగస్టు 10న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత అసలు పని ప్రారంభమవుతుందన్న కేటీఆర్.. జాబితాలో పేర్లు ఉన్నవారు, లేనివారిని క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, అర్హులైన వారి పేర్ల నమోదు కోసం క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. 'సర్'ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న జిల్లాలను అభినందించిన కేటీఆర్.. దీనిని ఒక యజ్ఞంలా భావించి పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జులు, జనరల్ సెక్రటరీలు, కో-ఆర్డినేటర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల రోజున ఇబ్బందులు ఎదురుకాకుండా ఇప్పటినుంచే ప్రతి అర్హుడైన ఓటరునూ గుర్తించి నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో కమిటీ సభ్యుడు, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గాదరి కిశోర్, ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, 'సర్' కమిటీ సభ్యులు ముజీబుద్దీన్, రంగినేని అభిలాష్, సుమిత్రా ఆనంద్, వై సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో కారెక్కిన అధికార పార్టీ నాయకులు
- గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్

హైదరాబాద్, జూలై 22(నమస్తే తెలంగాణ): రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్‌కు మరోసారి బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే అనేకమంది అధికార పార్టీ నాయకులు గులాబీ గూటికి చేరుతుండడంతో ఇక్కడ హస్తం పార్టీ కుదేలవుతున్నది. తాజాగా బుధవారం ఆ పార్టీ కీలక నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో కారు పార్టీలో చేరారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఖానాపూర్(కోకాపేట డివిజన్, నర్సింగ్) గ్రామానికి చెందిన పెద్దపులి కిషన్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో బుధవారం కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ పటిష్టానికి శక్తివంచనలేకుండా పనిచేయాలని ఉద్బోధించారు. కొత్త, పాత అనే తేడాలేకుండా కలిసికట్టుగా ముందుకెళ్లాలని సూచించారు.

## ఉద్యోగాల భర్తీలో కాంగ్రెస్ ఫెయిల్

- వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ ఆరోపణలు
- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్



హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ బుధవారం ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. నీట్ పేపర్ లీక్ అంశాన్ని బీఆర్ఎస్ అగ్రనేతలకు ముడిపెట్టడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో గ్రూప్ 1 కుంభకోణం, నిరుద్యోగుల సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు.

## రేవంత్ అసమర్థత వల్లే డెడ్‌స్టోరేజ్

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య



హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): ఎల్ నినో ప్రభావంతో కరువు తరుముకొస్తుంటే, కాంగ్రెస్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మండిపడ్డారు. కరువుపై సమీక్షించి నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అయోమయంలో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్‌పై అక్కసుతోనే కాళేశ్వరాన్ని పండబెట్టి తెలంగాణను ఎడారిగా మార్చుతున్నారని ఆరోపించారు. బుధవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి అటు ప్రధాని మోదీ, ఇటు అధిష్ఠానం మెప్పు కోసం ఆరాటపడుతూ సోయిలేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీకి, రేవంత్‌రెడ్డికి నీట్ విద్యార్థులు ఇప్పుడు గుర్తుకువచ్చారా? అని ప్రశ్నించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొత్త ప్రాజెక్టుల పేరిట కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. సివిల్ సప్లయ్ మంత్రి హుజూర్‌నగర్‌ను అక్రమ విత్తనాలు, కల్తీ మద్యానికి అడ్డాగా మార్చారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి, పొంగులేటి, ఉత్తమ్ ముగ్గురు కలిసి రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని విరుచుకుపడ్డారు.

# పొంగులేటి పక్కా కమీషన్‌రెడ్డి

- దేవాదుల పంప్‌ల ఆన్‌పై సర్కార్ అలసత్వం: పోచంపల్లి
- దావత్‌ల కోసమే మంత్రులు దేవాదులకు: సుదర్శన్‌రెడ్డి



తెలంగాణభవన్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రె, చిత్రంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్య శంకర్‌రావు

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పక్కా కమీషన్‌రెడ్డిగా మారారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. పని ఏదైనా ఆయనకు కమీషన్లు ముట్టజెప్పాల్సిందేనని ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కరువు పరిస్థితులపై ఇదే జిల్లాకు చెందిన మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ లేకుండానే మంత్రులు పొంగులేటి, పొన్నం కలిసి సమీక్షించడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ వ్యవహారం కాంగ్రెస్‌లోని కుమ్ములాటలకు అద్దంపడుతున్నదని వ్యాఖ్యానించారు. గిరిజన, బీసీ మంత్రులపై పొంగులేటి కక్ష కట్టారా? అని ప్రశ్నించారు. బుధవారం ఆయన తెలంగాణభవన్‌లో మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌రావు, బీఆర్ఎస్ నేత లక్ష్మణ్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. కన్నెపల్లి, దేవాదుల పంపులు ఆన్‌చేసి నీరెత్తిపోయాలని అడిగిన బీఆర్ఎస్ నేతలపై నిందారోపణలు చేయడం దుర్మార్గమని ఖండించారు. ఇన్‌చార్జి మంత్రి పొంగులేటితో ఉమ్మడి వరంగల్‌కు శనిపట్టిందని విమర్శించారు. సమీక్షకు పిలువకుండా అవమానించిన మంత్రులు వెంటనే రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.

**ఎల్ నినోపై స్పష్టత కరువు: పెద్ది**

ఎల్ నినో కారణంగా కరువు ముంచుకొస్తుంటే కాంగ్రెస్ సర్కార్‌కు స్పష్టత కరువైందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండిపడ్డారు. జూన్ 1 నుంచి కన్నెపల్లి వద్ద నీటి ప్రవాహం ఉన్నా ఎత్తిపోయడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని దుయ్యబట్టారు. మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఏడు రకాల వరి విత్తానలపైనే సమీక్షించారని, కానీ బయటకు మాత్రం సాగునీటిపై చర్చించినట్టు పచ్చి అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే కాంగ్రెస్ సర్కార్ కండ్లు తెరిచి దేవాదుల పంపులు ఆన్‌చేసిందని స్పష్టంచేశారు. నీటిపారుదల ప్రాజెక్టులపై అవగాహనలేని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దేవాదులపై నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.

## ప్రజావ్యతిరేక ఒప్పందాలు రద్దు చేసే దాకా పోరాటం: ఎస్కేఎం

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): రైతులు, ప్రజలకు వ్యతిరేకంగా ఉన్న భారత్ -అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు రద్దు చేసేవరకు ఐక్యంగా పోరాడుతామని సంయుక్త కిసాన్ మోర్చా ప్రతినిధులు పేర్కొన్నారు. భారత్- అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు వ్యతిరేకంగా బుధవారం హైదరాబాద్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్‌మోర్చా రాష్ట్ర కన్వీనర్లు తీగల సాగర్, పశ్య పద్మ, జక్కుల వెంకటయ్య, భగవంతు, వీ నాగిరెడ్డి, చంద్రారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య మాట్లాడుతూ భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టే కుట్రలను భగ్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఒప్పందాలు అమల్లోకి వస్తే, దేశ వ్యవసాయ సార్వభౌమత్వం పూర్తిగా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక దాశరథి

**దాశరథి ఆశయాలు, తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ స్ఫూర్తిని కొనసాగించాలి**

**దాశరథి జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళులు**



హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): జైలు గోడల నడుమ బందీ అయినప్పటికీ ఏమాత్రం భయపడకుండా, 'నా తెలంగాణ కోటి రతనాల వీణ..' అంటూ గర్జించిన తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ సమరయోధుడు దాశరథి అని, ఆ స్ఫూర్తిని తెలంగాణ ప్రజలు కొనసాగించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పిలుపు నిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తన కలాన్ని, గళాన్ని శక్తివంతంగా వినిపించి నిజాం నిరంకుశ పాలనకు సింహస్వప్నంగా నిలిచిన ప్రముఖ కవి, రచయిత దాశరథి కృష్ణమాచార్యుల జయంతి సందర్భంగా కేసీఆర్ బుధవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాలకు దాశరథి అందించిన అమూల్యమైన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచ వేదికలపై నిలబెట్టడంలో ఆయన చేసిన సాహితీ పోరాటం చరిత్రాత్మకమని పేర్కొన్నారు.

**ప్రభుత్వం తరఫున అధికారిక గుర్తింపు**

కృష్ణమాచార్యుల త్యాగాలు, తెలంగాణ అస్తిత్వం కోసం చేసిన సాహితీ సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయన జయంతిని అధికారిక ఉత్సవంగా నిర్వహించిందని కేసీఆర్ గుర్తుచేశారు. ఆయన పేరు మీద ప్రత్యేకంగా దాశరథి సాహితీ పురస్కారాన్ని నెలకొల్పి ప్రతిఏటా ప్రముఖ సాహితీవేత్తలను ఘనంగా సత్కరించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ అస్తిత్వం మరోసారి ప్రమాదంలో పడిన నేపథ్యంలో, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి దాశరథి కృష్ణమాచార్యులు అందించిన పోరాట స్ఫూర్తి తెలంగాణ సమాజానికి ఎంతో అవసరమని స్పష్టంచేశారు. అణచివేతను ఎదిరించే అక్షర యుద్ధంలో దాశరథి రచనలు ఎప్పటికీ నిత్యస్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు.

## ఉద్యమస్ఫూర్తికి ప్రతిరూపం దాశరథి

- మహాకవి కృష్ణమాచార్యకు కేటీఆర్ ఘన నివాళి

హైదరాబాద్, జూలై 22(నమస్తే తెలంగాణ) : 'నా తెలంగాణ-కోటి రతనాల వీణ' అని ఎలుగెత్తి చాటిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మహాకవి దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఆయనకు ఘన నివాళులర్పించారు. పీడిత ప్రజల పక్షాన నిలిచి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షరయుద్ధం సాగించిన వైతాళికుడు దాశరథి అని కొనియాడారు. అగ్నిధార, రుద్రవీణ వంటి అద్భుతమైన కావ్యాలతో ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి, తెలంగాణ ప్రజల ఉద్యమస్ఫూర్తికి ఎప్పటికీ ప్రతిరూపమని కేటీఆర్ పేర్కొన్నారు. మహాకవి దాశరథిని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో గౌరవించిందని గుర్తుచేశారు. ఆయన పేరిట ప్రత్యేకంగా సాహితీ పురస్కారంతో పాటు ఏటా జూలై 22న ఆయన జయంతి వేడుకను అధికారికంగా నిర్వహించినట్టు చెప్పారు. ఆ మహనీయుని రచనలు, ప్రదర్శించిన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని తెలిపారు.



దాశరథి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి తలసాని, చిత్రంలో పెద్ది, మాలోత్ కవిత, రావుల, బాజిరెడ్డి, దేవీప్రసాద్, కిశోర్‌గౌడ్, సుర్వి యాదయ్యగౌడ్

## దాశరథి మార్గం స్ఫూర్తిదాయకం

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్**

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): అభ్యుదయ రచనలతో తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన దాశరథి కృష్ణమాచార్య మార్గం మనందరికీ స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం దాశరథి జయంత్యుత్సవాలను నిర్వహించారు. దాశరథి చిత్రపటానికి నేతలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం తలసాని మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న వివక్షను దాశరథి తన రచనల ద్వారా కండ్లకు కట్టారని కొనియాడారు. దాశరథి ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని నేతలు చెప్పారు.



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే)లో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. రైతులు తమ పొలంలో కేటీఆర్ చిత్రపటానికి బుధవారం పుష్పాభిషేకం చేశారు.




రాజన్న సిరిసిల్ల జిల్లా కేసీఆర్ నగర్‌లో ఆటో యూనియన్ నాయకులు కేటీఆర్ బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. ఆటోలపై 'హ్యాపీ బర్త్‌డే కేటీఆర్' అని రాసిన ఫ్లెక్సీలను ప్రదర్శించారు.






# కేటీఆర్ పుట్టినరోజున హరిత యజ్ఞం

**బాసర నుంచి త్రయంబకేశ్వర్ వరకు 99 లక్షల మొక్కలు నాటే లక్ష్యం • గ్రీన్ ఇండియా చాలెంజ్ మరో అపూర్వ ఘట్టం**

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఆవిర్భవించిన గ్రీన్ ఇండియా చాలెంజ్ మరో అపూర్వ ఘట్టానికి సిద్ధమైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకుడు సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరి తీరం వెంట భారీస్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. బాసర నుంచి త్రయంబకేశ్వర్ వరకు గోదావరి నదికి ఇరువైపులా ఈ హరిత ఉద్యమం కొనసాగనుంది. ఒకే రోజు దాదాపు 99 లక్షల మొక్కలు నాటేందుకు ప్రయత్నిస్తున్నారు. సుమారు 50 లక్షల మంది వాలంటీర్ల భాగస్వామ్యంతో ఈ మొక్కలను నాటి, అవి ఎదిగేవరకు సంరక్షించే బాధ్యతను గ్రీన్ ఇండియా చాలెంజ్ తీలసుకోనున్నది. ఈ హరిత ఉద్యమాన్ని గోదావరి, మంజీరా నదుల సంగమ ప్రాంతం నుంచి ప్రారంభించనున్నారు. గోదావరితోపాటు మంజీర, ప్రాణహిత నదుల పరీవాహక ప్రాంతాల్లో కూడా మొక్కలు నాటనున్నారు. మరాఠ్వాడా ప్రాంతంలో దాదాపు 4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత పెరిగిన నేపథ్యంలో, ఆ వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడ కూడా మొక్కలు నాటనున్నారు.

**నదికి కృతజ్ఞతగా...తిరిగి ఇవ్వాలనే తపన**

'నది అంటే కేవలం నీరు మాత్రమే కాదు. దానికి జీవం పోసే అడవి, దానిపై ఆధారపడే రైతు, దానిని వారసత్వంగా పొందే భావితరాలు. వీరంతా నదిలో భాగమే. గోదావరి భారతదేశానికి నాగరికతను ఇచ్చింది. ఈ ఏడాది భారతదేశం ఆ నదికి తిరిగి కృతజ్ఞత సమర్పించుకుంటున్నది' అని సంతోష్ పేర్కొన్నారు. ప్రకృతిలో భాగమైన గోదావరి నదికి ఏదైనా తిరిగి ఇవ్వాలనే భావనతోనే ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నట్టు తెలిపారు. నదికి కృతజ్ఞతగా చేపట్టిన ఈ హరిత ఉద్యమం ద్వారా నేల కోత తగ్గడంతోపాటు, వాతావరణంలో సానుకూల మార్పులు వస్తాయని, రైతుల ఆదాయం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ బృహత్తర కార్యక్రమంలో రైతులు, మహిళలు, విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, సాధారణ పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయనున్నారు. గత హరితహారం స్ఫూర్తితో 3-3-3 మోడల్‌ను ముందుకు తీసుకువెళ్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు కృషి చేయనున్నారు.

**డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి టార్గెట్**

వచ్చే ఐదేండ్లలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ద్వారా ఏకంగా 100 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సంతోష్ తెలిపారు. 2031 అక్టోబర్ 15న జరిగే మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి నాటికి ఈ సంకల్పాన్ని విజయవంతంగా పూర్తిచేయనున్నామని పేర్కొన్నారు.



## పట్టాలపై నిలిచిన లారీ

పెద్దపల్లి, జూలై 22: పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి- కూనారం ఆర్వోబీ వద్ద రైల్వే పట్టాలపై లారీ నిలిచిపోవడంతో కాసేపు హైటెన్షన్ నెలకొన్నది. బుధవారం రాత్రి కాల్వ శ్రీరాం పూర్ మండలం మంగపేట నుంచి ఏపీకి ధాన్యం లోడ్‌తో వెళ్తున్న లారీ పెద్దపల్లి - కూనారం ఆర్వోబీ వద్దకు వచ్చింది. రైలు పట్టాల మధ్య ఎగుడు దిగుడు ఉండటం, లారీ అధికలోడ్‌తో ఉండటం వల్ల ముందుకు కదల్లేకపోయింది. వెంటనే రైల్వే అధికారులు అప్రమత్తమై పలు రైళ్లను నిలిపివేశారు. క్రేన్ సాయంతో పట్టాలపై నుంచి లారీని ముందుకు తీసుకెళ్లారు.

# రేవంత్‌ది అరాచక పాలన

- ఆర్థిక అరాచకవాది చేతిలో రాష్ట్రం ఆగమాగం
- రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న క్రైమ్‌రేట్
- బీఆర్ఎస్ నేత గట్టు రామచందర్‌రావు ధ్వజం



హైదరాబాద్, జూలై 22(నమస్తే తెలంగాణ) : రేవంత్‌రెడ్డి పాలన పూర్తిగా అరాచకమయమైందని, ఆర్థిక అరాచకవాది చేతిలో రాష్ట్రం ఆగమైపోతున్నని బీఆర్ఎస్ సీనియర్ నేత గట్టు రామచందర్‌రావు మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. క్రిమినల్ చేతిలో హోమ్ శాఖ ఉండటం వల్ల రాష్ట్రంలో నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ఈ ఏడాది 14శాతం క్రైమ్ రేట్ పెరుగడం రేవంత్‌రెడ్డి ఘనతేనని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తొమ్మిది నెలల్లో వెయ్యి హత్యలు జరిగాయని, హంతకులు సెల్ఫీలు తీసుకుని మరీ హత్యలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. పోలీసులు శాంతిభద్రతలను గాలికొదిలి, సీఎం మనుషుల సేవలో తరిస్తున్నారని, ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడానికే సమయం వెచ్చిస్తున్నారని ఆగ్రహించారు. మహిళలని కూడా చూడకుండా పోలీసులు జుట్టుపట్టుకొని ఈడ్చుకెళ్లడం సర్వసాధారణం అయిందని దుయ్యబట్టారు. గాంధీ భవన్ బూతులకు అడ్డాగా మారిందని, కొందరికి క్యాబినెట్ హోదా ఇచ్చి మరీ బీఆర్ఎస్ నేతలను తిట్టిస్తున్నారని నిప్పులుచెరిగారు. 'అబద్ధాలు+బూతులు=కాంగ్రెస్ పార్టీ' అన్నట్టుగా వారి తీరు ఉన్నదని విమర్శించారు.

**రాహుల్‌గాంధీ తీరుపై సెటైర్లు**

రాహుల్‌గాంధీ తీరు.. ఒక దేశం రెండు విధానాలు అన్నట్టుగా ఉన్నదని రామచందర్‌రావు విమర్శించారు. ఢిల్లీలో మోదీపై కొట్లాడుతూ, హైదరాబాద్‌లో మాత్రం మోదీ జోడీ రేవంత్‌రెడ్డికి వంతపాడుతున్నారని చురకలంటించారు. ఢిల్లీలో ధర్నాలు చేసే రాహుల్, తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. రేవంత్‌రెడ్డి వేల ఎకరాలు కొల్లగొట్టి అక్రమంగా డబ్బులు వెనకేసుకొంటున్నారని, ఎకరాలను బకరాలకు అమ్ముకొని కడుపు నింపుకొంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. త్వరలోనే ఆయన బండారం బయటపడుతుందని హెచ్చరించారు. గతంలో కడుపు కట్టుకొంటే పథకాలు అమలు చేయొచ్చన్న రేవంత్.. ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విరుచుకుపడ్డారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని బీజేపీకి తాకట్టు పెట్టడం పక్కా అని, పాత కాంగ్రెస్ నాయకులు ఆయనను పట్టించుకోవడం లేదని, సరైన సమయం కోసం వేచి చూస్తున్నారని వ్యాఖ్యానించారు. బీఎల్‌వోల పనితీరుపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు ఆయన ఫ్యూడల్ మనస్తత్వానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో ఈ అరాచక పాలన పోవాలంటే రేవంత్‌రెడ్డి తన పదవి నుంచి తప్పుకోవాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు.


tanla

TANLA PLATFORMS LIMITED

CIN: L72200TG1995PLC021262

Regd Office: TANLA TECHNOLOGY CENTRE, HITECH CITY ROAD, MADHAPUR, HYDERABAD - 500081

Tel: 040-40099999 | Fax: 040-23122999

Website: www.tanla.com | E-mail: Investorhelp@tanla.com

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2026.

The Board of Directors of the Company at their meeting held on July 22, 2026, approved the unaudited financial results of the Company, for the quarter ended June 30, 2026.

The results, along with the Limited Review Report, have been posted on the Company's website at https://www.tanla.com/newsroom/results-q1-fy27 and can be accessed by scanning the QR code.

By Order of the Board
For TANLA PLATFORMS LIMITED

Sd/-
D. Uday Kumar Reddy
Chairman & CEO
DIN:00003382

Place: Hyderabad
Date: 22-07-2026

Note: The above intimation is in accordance with Regulation 33 read with Regulation 47(1) of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015.